ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.07.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పర్యటిస్తారు.

2. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి , ప్రధానమంత్రి, లోక్ సభ స్పీకర్, కేంద్ర హోం మంత్రి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

3. గుజరాత్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

4. ఫిఫా సాకర్ ప్రపంచకప్ లో ఇంగ్లండ్, నార్వే జట్లు క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి.

## PM VISIT- DEPARTURE

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుంచి ఆరు రోజుల పాటు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పర్యటిస్తారు.. ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటో ఆహ్వానం మేరకు ఈరోజు నుండి 8వ తేదీ వరకు ఇండోనేషియాలో పర్యటిస్తున్నట్లు మోదీ తెలిపారు. 2018 నాటి తన పర్యటనలో బలోపేతమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ పర్యటన మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. 2025 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రెసిడెంట్ ప్రబోవో ముఖ్య అతిథిగా హాజరైన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇండోనేషియాలోని ప్రవాస భారతీయులుతో మాట్లాడటంతో పాటు ప్రెసిడెంట్‌తో కలిసి యోగ్యకర్తలోని ప్రాంబనన్

దేవాలయ సముదాయాన్ని సందర్శిస్తానని మోదీ తెలిపారు. అనంతరం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు మెల్బోర్న్ వెళ్లనున్నారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, సాంకేతికత, క్రీడలు వంటి అంశాలపై చర్చల ద్వారా భారత్-ఆస్ట్రేలియా భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. చివరిగా న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఆక్లాండ్ సందర్శిస్తారు. గత ఏడాది మార్చిలో లక్సన్ భారత పర్యటన తర్వాత ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను ఈ పర్యటన మరింత పెంచుతుందని, ఆర్థిక, వాణిజ్య బంధాలపై ప్రధానంగా చర్చిస్తామని మోదీ చెప్పారు. తూర్పు, దక్షిణ హిందూ మహాసముద్ర దేశాలైన ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారతదేశ యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్ తో పాటు స్వేచ్ఛా, ఇండో-పసిఫిక్ ప్రాంతం పట్ల దేశ దృక్పథాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**PM ARTICLE - MOOKERJEE**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. భారతదేశ అఖండత పట్ల ముఖర్జీకి ఉన్న అచంచలమైన నిబద్ధతే ఆయన ప్రజా జీవితాన్ని నిర్వచించిందని, ధైర్యం, జాతీయవాదం, నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపంగా అభివర్ణించారు.. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారతదేశంలో అంతర్భాగంగా ఉండేలా చూడటంలో దృఢంగా నిలిచారని, ఆ తర్వాత జమ్మూ కశ్మీర్ ప్రయోజనాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. 2019లో ఆర్టికల్ 370 , 35(A)లను రద్దు చేయడం ఆయన బలిదానానికి లభించిన నిజమైన నివాళి అని మోదీ అన్నారు. ముఖర్జీ కోల్‌కతా విశ్వవిద్యాలయానికి అతి పిన్న వయస్కుడైన వైస్-ఛాన్సలర్‌గా విద్యా సంస్కరణలు తెచ్చారని మోదీ గుర్తు చేశారు. స్వతంత్ర భారత తొలి పరిశ్రమలు, సరఫరా మంత్రిగా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రీ ఫెర్టిలైజర్ ప్లాంట్ వంటి సంస్థల ద్వారా ఆధునిక పారిశ్రామిక భారతదేశానికి పునాది వేశారన్నారు. అలాగే, 1943 బెంగాల్ కరువు సమయంలో

సహాయ కేంద్రాలు, కమ్యూనిటీ కిచెన్‌లను ఏర్పాటు చేసి ఆయన చేసిన మానవతా సేవలను ప్రధానమంత్రి  కొనియాడారు.

NSD

**VP - BIRLA – MOOKERJEE**

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ  125వ జయంతి సందర్భంగా ఆయనకు ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్,  లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఘనం   గా నివాళులర్పించారు. డాక్టర్ ముఖర్జీ ఒక ప్రముఖ విద్యావేత్త ,  దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడు  , దేశ నిర్మాత అని   ,  విద్యా,  రాజకీయ, ప్రజాస్వామ్య ప్రయాణంలో ఆయన చెరగని ముద్ర వేశారని ఉపరాష్ట్రపతి   సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.  దేశ సేవ, జాతీయ ఐక్యత పట్ల అచంచలమైన అంకితభావానికి డాక్టర్ ముఖర్జీ జీవితం ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ అని ఓం బిర్లా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒక విద్యావేత్తగా డాక్టర్ ముఖర్జీ ఉన్నత విద్యా రంగానికి విశేష సహకారం అందించారని ,  అదే సమయంలో ప్రజా నాయకుడిగా జాతీయ ప్రయోజనాలు     , ప్రజాస్వామ్య విలువల పట్ల స్పష్టమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు.

NSD

**SHAH – MOOKERJEE**

ఈరోజు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనకు నివాళులర్పించారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశ ఐక్యత, సమగ్రత ,సాంస్కృతిక జాతీయవాదాన్ని బలంగా సమర్థించిన గొప్ప నాయకుడు డాక్టర్ ముఖర్జీ అని సామాజిక మద్యమ వేదికగా కొనియాడారు. డాక్టర్ ముఖర్జీ దేశమే ప్రథమం అనే ఆదర్శాన్ని తన జీవిత మార్గదర్శక సూత్రంగా మార్చుకున్నారని , బెంగాల్ విభజన సమయంలో ఆయన చూపిన దూరదృష్టి గల నాయకత్వం, జమ్మూ-కశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా ఉంచడానికి జీవితాంతం చేసిన పోరాటం భారత చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని షా

పేర్కొన్నారు.. సిద్ధాంతాల పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధత, దేశ సమగ్రత కోసం చేసిన పోరాటం యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అమిత్ షా అన్నారు.

NSD

**SHAH-COOPERATION MININSTRY**

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో జరిగే సహకార మంత్రిత్వ శాఖ ఐదో వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. సహకార్ సమృద్ధి దార్శనికతకు అనుగుణంగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా అమిత్ షా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వీటిలో 232 ధాన్యపు నిల్వ గిడ్డంగుల ప్రారంభం, సహకార్ వన్ భూమి పూజ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో టిష్యూ కల్చర్ సౌకర్యాల భూమి పూజ, నేషనల్ కోఆపరేటివ్ డేటాబేస్, జియో-ట్యాగ్ మొబైల్ యాప్, ఎన్‌డిడిబి మిల్క్ సప్లై రివ్యూ డ్యాష్‌బోర్డ్ పోర్టల్‌ల ప్రారంభోత్సవాలు ఉన్నాయి. అలాగే, 50 వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఈ-ప్యాక్స్ గా మారనున్నాయి. BBSSL, ఐసీఏఆర్ మధ్య విత్తన వ్యవస్థల బలోపేతం కోసం అవగాహన ఒప్పందం కుదరనుంది. ఈ వేడుకలో కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, సహాయ మంత్రులు క్రిషన్ పాల్ గుర్జర్, మురళీధర్ మోహోల్ సహకార రంగ ప్రతినిధులు పాల్గొంటారు.

NSD

**JAISHANKAR- WISHES**

కొమొరోస్ దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ దేశ విదేశాంగ మంత్రి ఎంబాయ్ మహ్మద్‌తో పాటు అక్కడి ప్రజలకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. 'విజన్ మహాసాగర్' మార్గదర్శకత్వంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

అలాగే, మలావి దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ దేశ విదేశాంగ మంత్రి డాక్టర్ జార్జ్ టి. చపోండాతో పాటు మలావి ప్రజలకు విదేశాంగ మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

NSD

**CONSUMER PROTECTION - IGE**

స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో నేడు జరుగుతున్న వినియోగదారుల పరిరక్షణ చట్టం , విధానంపై అంతర్-ప్రభుత్వ నిపుణుల బృందం తొమ్మిదవ సమావేశానికి భారతదేశం అధ్యక్షత వహించనుంది. ఐక్యరాజ్యసమితి వాణిజ్య , అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశం బుధవారం వరకు కొనసాగుతుంది. వినియోగదారుల రక్షణ చట్టాలు , విధానాలలో ఎదురవుతున్న కొత్త సవాళ్లపై చర్చించడానికి సభ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, వినియోగదారుల రక్షణ అధికారులు, విద్యావేత్తలు ఈ సదస్సులో పాల్గొంటారు. భారత వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖారే ఈ మూడు రోజుల సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో వినియోగదారుల సమాచారం, విద్య, స్థిరమైన వినియోగం, అంతర్జాతీయ మార్కెట్లలో వినియోగదారుల రక్షణ చట్టాల అమలు, సరిహద్దు వినియోగదారుల రక్షణ వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.

NSD

**EC - BYELECTION**

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. బీహార్‌లోని **బాంకీపూర్**, గుజరాత్‌లోని **మంజల్‌పూర్**, మధ్యప్రదేశ్‌లోని **దతియా** నియోజకవర్గాలకు ఈ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 13 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 14న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 30న పోలింగ్ నిర్వహించనున్నారు.

బీహార్‌లో ప్రస్తుత సభ్యుడు నితిన్ నబిన్ రాజీనామా చేయడంతో బాంకీపూర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని మంజల్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యుడు యోగేష్‌భాయ్ నారాయణ్‌దాస్ పటేల్ మరణించడంతో అక్కడ ఖాళీ ఏర్పడింది.

NSD

**REV. BRICS-WOMEN WORKING GROUP**

అస్సాంలోని గువహటిలో బ్రిక్స్ మాదకద్రవ్యాల నిరోధక సంస్థల అధిపతుల సమావేశం ఈరోజు ప్రారంభం కానుంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతోంది. డ్రగ్స్ అక్రమ రవాణా, వ్యసనాలకు వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేయడానికి బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు.

NSD

**BRICS**

కేరళలోని కొచ్చిలో ఈరోజు ప్రారంభమయ్యే రెండు రోజుల బ్రిక్స్ మహిళా వర్కింగ్ గ్రూప్ సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. అన్ని రంగాలలో మహిళా సాధికారత, మహిళా నేతృత్వంలోని అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించడానికి, అలాగే ఉమ్మడి ప్రాధాన్యతలలో సహకారాన్ని పెంపొందించడానికి బ్రిక్స్ సభ్య దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు సమావేశమవుతారని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**IRAN EMBASSY**

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయాతొల్లా సయ్యద్ అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలలో పాల్గొన్నందుకు భార త్ కు ఇరాన్ రాయబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. ఈ అంత్యక్రియల కార్యక్రమాలలో భారతీయ రాజకీయ నాయకులు , పార్లమెంట్ సభ్యులు , పండితులు, మేధావులు, వివిధ మతాల ప్రతినిధులు పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, మానవీయ సంబంధాలను ప్రతిబింబిస్తోందని ఇరాన్ రాయబార కార్యాలయం సామాజిక మాద్యమ పోస్టులో పేర్కొంది.

NSD

**IMD - WEATHER**

ఈరోజు గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహె, మధ్యప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది .

అలాగే అస్సాం, మేఘాలయ, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

**ADD. FIFA WORLD CUP**

ఫిఫా సాకర్ ప్రపంచకప్ లో ఇంగ్లండ్, నార్వే జట్లు క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాయి. ప్రి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లండ్ 3-2 గోల్స్ తేడాతో మెక్సికోపై విజయంసాధించగా.. నార్వే 2-1 తేడాతో బ్రెజిల్ పై విజయం సాధించింది. బ్రెజిల్ సీనియర్ ఆటగాడు నెయ్‌మార్ జూనియర్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు ప్రకటించాడు.

NSD

**GAURAV**
**DP-I** **06.07.2026**
**PM VISIT- DEPARTURE**

Prime Minister Narendra Modi has embarked on a six-day visit to Indonesia, Australia and New Zealand. In his departure statement, the Prime Minister said that he will visit Indonesia from 6th to 8th of this month at the invitation of President Prabowo Subianto. He said the visit will further deepen the Comprehensive Strategic Partnership, which was elevated during his 2018 visit to Indonesia, and follows President Prabowo's State Visit to India as the Chief Guest at the Republic Day celebrations in 2025. Prime Minister Modi said that he will also interact with the Indian diaspora and visit the Prambanan Temple complex in Yogyakarta with President Prabowo.

From Indonesia, the Prime Minister will travel to Melbourne at the

invitation of Australian Prime Minister Anthony Albanese. He said the visit will strengthen the India-Australia Comprehensive Strategic Partnership through discussions on defence and security, trade and investment, education, mobility, emerging and critical technologies, sports and people-to-people ties. He will also interact with the Indian diaspora.

The Prime Minister will then visit Auckland at the invitation of New Zealand Prime Minister Christopher Luxon. He said the visit will build on the momentum in bilateral ties following Prime Minister Luxon's visit to India in March last year, with discussions focusing on economic, trade and commercial engagement.

The Prime Minister added that his visit to Indonesia and Australia in the Eastern and Southern Indian Ocean respectively, followed by New Zealand will further strengthen India's Act East Policy, MAHASAGAR Vision as well as the country's outlook towards a free and open Indo-Pacific.

**<><>NITIKA/DIPENDRA/0938 HRS**

**SHUKLA MP-I 06.07.2026**
**PM ARTICLE - MOOKERJEE**

Prime Minister Narendra Modi paid tribute to Dr Syama Prasad Mookerjee on his 125th birth anniversary, describing him as a timeless example of courage, nationalism and selfless service. In an article, the Prime Minister said Dr. Mookerjee's public life was defined by his unwavering commitment to the indivisibility of India. He said Dr. Mookerjee stood firm during Partition to ensure that West Bengal remained an integral part of the country and later dedicated himself to the cause of Jammu and Kashmir. The Prime Minister said the revocation of Articles 370 and 35(A) in 2019 was the most fitting tribute to his martyrdom.

Highlighting Dr. Mookerjee's contributions, the Prime Minister said he became the youngest Vice-Chancellor of the University of Calcutta and introduced several reforms to strengthen education, research and student welfare. The Prime Minister also noted Dr. Mookerjee's role as Independent India's first Minister for Industry and Supply, saying he laid the foundation of modern industrial India through initiatives such as the Damodar Valley Corporation and the Sindri Fertiliser Plant, while supporting handlooms, cottage industries and artisans. The Prime Minister also recalled Dr.

Mookerjee's humanitarian work during the Bengal famine of 1943, when he helped establish relief centres and community kitchens for those affected.

**NITIKA/0710**

**GAURAV DP-I 06.07.2026**
**BIRLA - MOOKERJEE**

Lok Sabha Speaker Om Birla today paid tributes to former Union Minister, renowned educationist, visionary thinker and staunch nationalist leader Dr. Syama Prasad Mookerjee on his 125th birth anniversary. In a social media post, Mr Birla said that Dr. Mukherjee's life is an inspiring example of unwavering dedication to national service and national unity. He added that as an educationist, Dr. Mookerjee made remarkable contributions to the field of higher education, while as a public leader, he demonstrated his clear commitment to national interests and democratic values. Mr. Birla highlighted that Dr. Mookerjee continuously strengthened the vision of a strong, harmonious, and self-reliant India through his thoughts and actions. He further added that his dedication to the unity, integrity, and welfare of the nation remains an inspiration for all countrymen even today.
**ADITYA/BISHAL/1158 HRS**

**GAURAV DP-I 06.07.2026**
**VP - MOOKERJEE**

Vice President C P Radhakrishnan today paid floral tributes to Dr. Syama Prasad Mookerjee at the Uprashtrapati Bhawan on his 125th birth anniversary. In a social media post, the Vice President said that Dr. Mookerjee is a distinguished educationist, visionary statesman and nation-builder and left an enduring imprint on India’s educational, political and democratic journey. He added that as one of the youngest Vice-Chancellors of the University of Calcutta, a member of the Constituent Assembly, President of the Akhil Bharatiya Hindu Mahasabha, Independent India’s first Minister for Industry and Supply, and founder of the Bharatiya Jana Sangh, Dr. Mookerjee rendered exceptional service to the nation.
Mr Radhakrishnan emphasized that as a steadfast champion of national unity and integrity, Dr Mookerjee made the supreme sacrifice in Jammu and Kashmir while striving for its full integration with Bharat. He further said that his life and ideals continue to inspire generations in the collective endeavour

to build a strong, united, self-reliant and developed India.

**ADITYA/BISHAL/1147 HRS**

**SHUKLA MP-I 06.07.2026**

**SHAH - MOOKERJEE**

Home Minister Amit Shah today paid tribute to Dr. Syama Prasad Mookerjee, on his 125th birth anniversary. In a social media post, Mr Shah said that , Dr Mookerjee, the founder of the Bharatiya Jana Sangh and a fierce proponent of the nation's unity, integrity, and cultural nationalism. He added that Dr. Mokerjee made the ideal of 'Nation First' the guiding principle of his life. His visionary leadership during the partition of Bengal and his lifelong struggle to keep Jammu-Kashmir as an integral part of India will forever be remembered in Indian history. Mr Shah recalled his unwavering commitment to principles and his lifelong fight for the nation's integrity will continue to inspire the youth for generations.

**NITIKA/0749**

**BRICS**

India will host the two-day BRICS Women Working Group Meeting under its BRICS Chairship, beginning today in Kochi, Keralam. Ministry of Women and Child Development said, senior government officials from BRICS Member Countries will come together to deliberate on key issues relating to women's empowerment across all sectors and women-led development, while advancing cooperation across shared priorities.

**<><><>**

**Iran Embassy**

The Embassy of Iran in India expressed gratitude to the Government of India and its people for participating in the funeral ceremonies of former Iranian Supreme Leader Ayatollah Seyyed Ali Khamenei, saying the gesture reflected the deep historical, cultural, and human bonds between the two countries. In a post shared on social media, Iranian embassy said that the presence of Indian political leaders, Members of Parliament, scholars, intellectuals and representatives of different faiths at the ceremonies reflected the longstanding relationship between the two nations.

**<><><>**

**GAURAV DP-I 06.07.2026**

**EC - BYELECTION**

The Election Commission has announced the schedule of by-elections to three Assembly constituencies in Bihar, Gujarat, and Madhya Pradesh. The bye-elections will be conducted for Bankipur constituency in Bihar, Manjalpur constituency in Gujarat, and Datia constituency in Madhya Pradesh. As per the notification, nominations will be accepted until 13th July and scrutiny will be held on 14th July. The polling for these seats is scheduled to be held on 30th July. In Bihar, the bye-election for the Bankipur seat was necessitated following the resignation of the sitting member, Nitin Nabin. In Gujarat, the vacancy in the Manjalpur Assembly constituency arose following the demise of Yogeshbhai Narandas Patel. Meanwhile, in Madhya Pradesh, the Datia seat became vacant due to the disqualification of Rajendra Bharti.

**<><>DIPENDRA/1119 HRS**

**SHUKLA::JAIRAJ MP-I 06.07.2026**

**REV. BRICS-WOMEN WORKING GROUP**

The BRICS Heads of Anti-Drug Agencies Meeting will begin today in Guwahati, Assam. The two-day event is being organised by the Narcotics Control Bureau under the Ministry of Home Affairs. The meeting will bring together heads of anti-drug agencies and senior officials from BRICS member countries to strengthen cooperation against drug trafficking and substance abuse. A report:

**(V/C - RAKESH)**

***The BRICS Heads of Anti-Drug Agencies Meeting in Guwahati will focus on combating synthetic drugs and precursor diversion, strengthening intelligence sharing and operational coordination, and enhancing capacity building and institutional cooperation. Delegates will discuss emerging challenges such as new psychoactive substances, darknet-enabled trafficking, cryptocurrency-linked financial flows, and the misuse of precursor chemicals. India will also showcase its efforts to combat drug abuse and trafficking, including the recently released Vision Document on Narcotics Control 2026-2029. During the meeting, member countries will deliberate on strategies to address evolving drug-related threats and strengthen international cooperation.Rakesh Doley, AKASHVANI NEWS, Guwahati.***

**RAKESH DOLEY/GUWAHATI/MAIL/0730**

**GAURAV DP-I 06.07.2026**

**JAISHANKAR- WISHES**

External Affairs Minister S Jaishankar has extended greetings to Foreign Minister Mbae Mohamed, the Government and people of Comoros on the occasion of the country's Independence Day. In a social media post, Dr Jaishankar said Guided by Vision MAHASAGAR, India remains committed to strengthening partnership between two nations. The External Affairs Minister also congratulated to Foreign Minister Dr. George T. Chaponda, the Government and people of Malawi on the occasion of their Independence Day.

**<><>ADITYA/PALLAVI/1102 HRS**

**SHUKLA MP-I 06.07.2026**

**IMD - WEATHER**

The India Meteorological Department (IMD) hasissued red alert for heavy to very heavy rainfall with isolated extremely heavyrainfall over Gujarat, Konkan, Goa, Madhya Maharashtra and Chhattisgarh today.The weather agency predicted heavy to very heavy rainfall over EastRajasthan, Himachal Pradesh, Karnataka, Kerala, Mahe, Madhya Pradeshand Uttarakhand during the day. The Met department estimated heavy rainfallconditions over Assam, Meghalaya, Bihar, East Uttar Pradesh, Haryana,Chandigarh, Delhi and West Bengal for the day. In Delhi, IMD has forecast Cloudy sky with moderate rainfall for the day. The IMD hasforecast day's maximum temperature around 32 to 34 degrees Celsius and minimumtemperature will be around 25 to 27 degrees.

**NITIKA/0742**

**SHUKLA DP-II 06.07.2026**

**DAY FIFA - BRAZIL**

Brazil's veteran player Neymar Jr. has announced his retirement from international football after the five-time world champions suffered a stunning 2-1 defeat against Norway in FIFA World Cup Round of 16 last night. He finished his international career as the all-time leading scorer for Brazil. The 34-year-old forward brought the curtain down on his international career moments after Brazil's hopes of a sixth World Cup title were ended by Erling

Haaland's late brace, with Neymar scoring a stoppage-time penalty that proved only a consolation. His retirement brings to an end one of the most celebrated international careers in Brazilian football. For Brazil, the defeat marked a seventh consecutive World Cup knockout loss to European opposition and their earliest World Cup exit since 1990, while Neymar's emotional farewell closed the chapter on an era that defined Brazilian football for more than a decade.

**In another match, England stormed into the quarter-finals with a dramatic 3-2 victory over MEXICO in Mexico city.**

**VISHAL/NET/ANI/0907**